క్లుప్తంగా

నంబరు ప్లేట్ లేకుంటే చర్యలు


వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

జగిత్యాలక్రైం: నంబరు ప్లేట్ లేకుండా రోడ్డుపై వాహనాలు తిరిగితే చర్యలు తప్పవని పట్టణ సీఐ కరుణాకర్ అన్నారు. శుక్రవారం ఉదయం కొత్తబస్టాండ్, పాతబస్టాండ్ ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా సరైన నంబరు ప్లేట్ లేని 70 వాహనాలను పట్టుకుని అక్కడే యజమానుల చేత వాటికి నంబరు ప్లేట్లు బిగించి వదిలేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, వాహనదారులు తన వాహనానికి నంబరుప్లేట్, ఇన్సూరెన్స్, డ్రై వింగ్ లైసెన్స్ ఉండాలన్నారు. నంబరు ప్లేట్లపై ఇష్టారీతిన రాతలు రాసినా, స్టిక్కర్లు అంటించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై మల్లేశ్ పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్సై

రాయికల్: డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని ఎస్సై సుధీర్‌రావు అన్నారు. సైనిక గ్రూపు జగిత్యాల ఇన్‌చార్జి పంచితి బాలరాజు డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని రూపొందించిన పోస్టర్‌ను శుక్రవారం ఎస్సై చేతుల మీదుగా ఆవిష్కరించారు. కళాశాలలో గంజాయి మత్తు బెట్టింగ్‌యాప్‌లపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దొంతి నాగరాజు, సభ్యులు పంచితి నరేశ్, మహ్మద్ అస్లాం, కొడిమ్యాల శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కష్టపడి పనిచేయాలి

సారంగాపూర్: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కష్టపడి పనిచేయాలని మాజీ మంత్రి జీవన్‌రెడ్డి అన్నారు. సారంగాపూర్ మండల కాంగ్రెస్ కార్మిక విభాగం అధ్యక్షుడిగా గోవర్దన్ శ్రీనివాస్‌ను నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి చిత్తశుద్ధితో కృషిచేస్తుందని, ఇందుకు 42 రిజర్వేషన్ బీసీలకు అమలు చేయడానికి తీసుకున్న నిర్ణయం ఒక ఉదాహరణగా పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రాంచంద్రారెడ్డి, శేఖర్, హరీశ్, తిరుపతి, నర్సింహరెడ్డి పాల్గొన్నారు.

అటవీ సంపద రక్షించే బాధ్యత అందరిది


గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎఫ్ఆర్‌వో

ఇబ్రహీంపట్నం: అటవీ సంపదను రక్షించే బాధ్యత అందరిపైన ఉందని మెట్‌పల్లి ఎఫ్ఆర్‌వో పద్మారావు అన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తిలో అటవీశాఖ ఆధ్వర్యంలో గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. మండలంలో అడవుల విస్తీర్ణం పెరిగిపోతుందని, వాటిని కాపాడుకోవడానికి అటవీశాఖ అధికారులకు గ్రామస్తులు సహకరించాలన్నారు. అడవులు ఆక్రమణకు గురికాకుండా చూడాలన్నారు. సమావేశంలో ఎఫ్ఎస్‌వో చైతన్య, బీట్ ఆఫీసర్ గాండ్ల మధుసుదన్, కార్యదర్శి గూడూరు శ్రీకాంత్, వీడీసీ అధ్యక్షుడు గుమ్మల గంగన్న పాల్గొన్నారు.

కొత్తపేటలో ఎస్ఎస్‌వో సర్వే

రాయికల్: మండలంలోని కొత్తపేటలో ఎస్ఎస్‌వో కో–ఆర్డినేటర్ గుర్రం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మూటపల్లి, కొత్తపేట గ్రామాల్లో సర్వే నిర్వహించారు. వ్యవసాయేతర రంగంలో చిరువ్యాపారుల ఆర్థిక పరిస్థితి తెలుసుకునేందుకు సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగార్జున, ఎంపీడీవో చిరంజీవి, మండల ప్లా నింగ్ ఆఫీసర్ శ్రీలత, కార్యదర్శులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

నకిలీ పైపుల కలకలం

జగిత్యాల:జగిత్యాల జిల్లా కేంద్రంలోని టవర్ సర్కిల్‌లోని ఓ ఎలక్ట్రికల్ షాపులో నకిలీ పైపులు అమ్ముతున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. టవర్‌సర్కిల్ ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి ఇంటి నిర్మాణం చేపట్టగా, ఓ షాప్‌లో ఎలక్ట్రికల్ పైపులు కొనుగోలు చేశాడు. కాగా, అవి నకిలీవని తేలడంతో షాపు యజమానిని నిలదీశారు. మా వద్ద నకిలీ పైపులు లేవని, మేము అలాంటివి అమ్మమని వారు పేర్కొన్నారు. అయినా బాధితుడు బిల్స్‌తో సహా చూపించడంతో ఇవి వేరే చోటు నుంచి తీసుకువచ్చారని పేర్కొన్నారు.


పాలాస లలితమాత ఆలయంలో మహిళల పూజలు


రాయికల్: బోనాల వేడుకల్లో విద్యార్థులు


మల్యాల: బోనాల వేడుకల్లో విద్యార్థులు, అల్ఫోర్స్ చైర్మన్ నరేందర్ రెడ్డి

ఘనంగా కుంకుమ పూజలు

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామ శివారులోని శ్రీ లలితమాత ఆలయంలో శుక్రవారం కుంకుమపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ లలితమాత ఆలయంలో 108 శ్రీచక్రాలను ప్రతిష్ఠించారు. కార్యక్రమంలో ఆలయ చైర్‌పర్సన్ చెల్లం స్వరూప, మహిళలు పాల్గొన్నారు.
మండలంలోని మోరపల్లి మహాలక్ష్మీ ఆలయంలో శుక్రవారం అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించారు. మహాలక్ష్మీ ఆలయం కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ.2.50 లక్షలు విరాళం అందించిన పునుగోటి దయాకర్‌రావు–రమాదేవి దంపతులను గ్రామస్తులు సన్మానించారు.
జగిత్యాల: జిల్లా కేంద్రంలోని సిద్దార్థ విద్యా సంస్థల ఆధ్వర్యంలో బోనాల పండగ అత్యంత వైభవంగా నిర్వహించారు. చిన్నారులు వేషాదారణలతో బోనాలు ఎత్తుకుని నృత్యాలతో ర్యాలీగా వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రమాదేవి, హరిచరణ్‌రావు, శ్రీధర్‌రావు, మౌనికరావు పాల్గొన్నారు.
రాయికల్: పట్టణంలోని పలు ప్రైవేట్ హైస్కూళ్లలో శుక్రవారం బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు బోనాలతో ఊరేగింపు నిర్వహించగా పోతరాజు, పులి వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్లు పాల్గొన్నారు.
మల్యాల: సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులకు మానసిక ఉల్లాసం కలుగుతుందని, సంస్కృతీ, సంప్రదాయాలపై అవగాహన పెంపొందుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి అన్నారు. మల్యాల ఎన్వీ అల్ఫోర్స్ ఈ–టెక్నో పాఠశాలలో శుక్రవారం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


జగిత్యాల: బోనాలు, నృత్యాలతో చిన్నారులు

బీసీలకు రిజర్వేషన్ చారిత్రాత్మక నిర్ణయం

• ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం చారిత్రాత్మక నిర్ణయమని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మోతె పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ఆమోదం తెలుపడం ఎంతో అభినందనీయమన్నారు. రిజర్వేషన్ అమలు విషయంలో కేంద్రం రాజ్యాంగ సవరణ చేయాలన్నారు. మున్సిపల్, పంచాయతీ ఎన్నికలకు గొప్ప అవకాశమని, సీఎం అగ్రవర్ణాలకు చెందిన బీసీ పక్షపాతి అని, పథకాలు, కార్యక్రమాలు ఎక్కువగా కేటాయించడం జరుగుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీకి అనుగుణంగా బీసీ రిజర్వేషన్ తేవడం జరిగిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం గతంలో తమిళనాడుకు ఇచ్చిన రిజర్వేషన్ సవరణ తెలంగాణకు కూడా అమలు చేయాలన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. నాయకులు హన్మండ్లు, గిరి నాగభూషణం, శ్రీనివాస్, బాలముకుందం, రవీందర్‌రావు, రాజిరెడ్డి, గంగారెడ్డి, రాజేందర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

అధిక జనాభాతో అనర్థాలు

జగిత్యాల: దేశం అభివృద్ధి చెందాలంటే జనాభా నియంత్రణలో ఉండాలని, అధిక జనాభాతో అనర్థాలకు దారితీస్తోందని మహిళ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రమోద్‌కుమార్ అన్నారు. కళాశాలలో ఎన్ఎస్ఎస్ హెల్త్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశం అభివృద్ధి చెందాలంటే జనాభా నియంత్రణలో ఉండాలని, పెరిగితే అనేక నష్టాలుంటాయన్నారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చంద్రయ్య, హెల్త్‌క్లబ్ కో–ఆర్డినేటర్ నీరజ, జమున, మల్లిఖార్జున్, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..

మెట్‌పల్లి: పట్టణంలోని సాహితి డిగ్రీ కళాశాలలో శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వెల్మల శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ కుటుంబ నియంత్రణ, దాని ఆవశ్యకత గురించి వివరించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ శ్రీనివాస్, ఇల్లెందుల శ్రీనివాస్, బొప్పరాతి లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఆలయ పరిసరాల్లో మొక్కలు నాటిన సిబ్బంది

సారంగాపూర్: ప్రముఖ పుణ్యక్షేత్రం దుబ్బరాజన్న ఆలయ పరిసరాల్లో శుక్రవారం ఆలయ సిబ్బంది వివిధ రకాల పూల మొక్కలు నాటారు. ఆలయ పరిధిలోని కోనేరు, విశ్రాంతి గదుల వద్ద పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఈవో అనూష, వ్యవస్థాపక ధర్మకర్త శంకరయ్య , సిబ్బంది రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

క్షీరాభిషేకం

బుగ్గారం: మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాలకు సహకరించిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి లక్ష్మణ్ కుమార్, భూమి దానం చేసిన జీవీ సదాశివరావు లకు కృతజ్ఞతలు తెలుపుతూ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేముల సుభాష్ ఆధ్వర్యంలో వారి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు నగునూరి నర్సాగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దనవేని శంకర్, రాజిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

కళాకారుల ఆటాపాట

రాయికల్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాయికల్ పట్టణంలోని మెప్మా ఆధ్వర్యంలో మహిళల ఆర్థికాభివృద్ధిపై కళాకారులు ఆటపాటలతో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్, టీఎంసీ శరణ్య పాల్గొన్నారు.

అలరించిన స్వాగతోత్సవం

జగిత్యాల: జిల్లా కేంద్రంలోని జ్యోతి హైస్కూల్ అకాడమీలో స్వాగతోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల బోనాల నృత్యం, స్త్రీసాధికారతపై ప్రదర్శనలు, మహిళా శక్తి నాటకం అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో డైరెక్టర్ హరిచరణ్‌రావు, శ్రీధర్‌రావు, మౌనికరావు, అజిత్‌పాల్గొన్నారు.

ఘనంగా గురుపూజోత్సవం

రాయికల్: మండలంలోని కొత్తపేట హైస్కూల్‌లో శుక్రవారం గురుపూజోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులు సన్మానించారు. బత్తిని రాజేశం, గంగాధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాల నూతన భవనానికి రూ.40 లక్షలు మంజూరు

మెట్‌పల్లి: పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల నూతన భవన నిర్మాణానికి రాజ్యసభ ఎంపీ దామోదర్‌రావు రూ.40 లక్షలు మంజూరు చేశారని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ శుక్రవారం తెలిపారు. త్వరలో పనులను ప్రారంభిస్తామని పేర్కొన్నారు.

టిప్పర్ పట్టివేత

కథలాపూర్: మండలంలోని దుంపేట శివారులో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టిప్పర్‌ను పట్టుకున్నట్లు తహసీల్దార్ వినోద్, ఆర్ఐ నాగేశ్ శుక్రవారం తెలిపారు. టిప్పర్‌ను పోలీస్ స్టేషన్‌లో అప్పగించామని పేర్కొన్నారు.

పోలింగ్ బూత్ అధికారులకు శిక్షణ

మల్యాల: మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో శుక్రవారం మండలంలోని పోలింగ్ బూత్ లేవల్ అధికారులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మాస్టర్ ట్రైనర్లు పోలింగ్ బూత్ లేవల్ అధికారులకు నూతన ఓటర్ల నమోదు, ఓటర్ల తప్పొప్పాల సవరణకు చేపట్టవలసి అంశాలను వివరించారు. కార్యక్రమంలో మండల తహశీల్దార్ వసంత, పోలింగ్ బూత్ లెవల్ అధికారులు అంగన్‌వాడీ టీచర్లు, వీవోఏలు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత

మల్యాల: మండలంలోని రాజారం గ్రామానికి చెందిన బోదాసు కవిత పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను ఎస్సై నరేశ్‌కుమార్ శుక్రవారం బాధితురాలికి అప్పగించారు. ఈ నెల 7న జగిత్యాలకు వెళ్తుండగా సెల్‌ఫోన్ పోగొట్టుకొని, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, సీఈఐఆర్ ద్వారా సెల్‌ఫోన్ ట్రాక్ చేసి, కనుగొని, శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బోదాసు కవితకు సెల్‌ఫోన్ అప్పగించారు.

బీర్‌పూర్ ఎంపీడీవోగా భీమేశ్

సారంగాపూర్: బీర్‌పూర్ ఎంపీడీవోగా శుక్రవారం భీమేశ్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీవోగా పనిచేసిన లచ్చాలు రాజన్న సిరిసిల్లా జిల్లాకు బదిలీకావడంతో ఆయన స్థానంలో కరీంనగర్ జిల్లా నుంచి భీమేశ్ బదిలీపై వచ్చారు.

బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి

సారంగాపూర్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం మంచి నిర్ణయమని దీనికి చట్టబద్ధత కల్పించాలని మాజీ జెడ్పీటీసీ కొల్ముల రమణ అన్నారు. శుక్రవారం బీర్‌పూర్ మాట్లాడుతూ మాజీ ఎంపీ, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పోరాటంతోనే బీసీ రిజర్వేషన్ల పెంపునకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నేరెల్ల సుమన్‌గౌడ్, మెరుగు రాజేశం తదితరులు ఉన్నారు.

నవచైతన్య యూత్ అధ్యక్షుడిగా దిలీప్

రాయికల్: మండలంలోని భూపతిపూర్ గ్రామ నవచైతన్య యూత్ అధ్యక్షుడిగా దొనకంటి దిలీప్, ఉపాధ్యక్షులుగా పిట్టల శ్రీనివాస్, కోశాధికారిగా గుండోజి గంగాధర్ శుక్రవారం ఎన్నికయ్యారు.

అయ్యప్ప ఆలయానికి విరాళం

కోరుట్ల: పట్టణంలోని అయ్యప్ప ఆలయానికి తిరునగిరి వెంకట సిద్దార్థ–ప్రియాంక దంపతులు శుక్రవారం రూ.51 వేల విరాళం అందించారు. రూ. 60 లక్షల వ్యయంతో అయ్యప్ప ఆలయ ప్రహరీ గోడ నిర్మాణ నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సహకార బ్యాంక్ మెరుగైన సేవలు

జగిత్యాలరూరల్: సహకార బ్యాంక్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని కల్లెడ సింగిల్ విండో చైర్మన్ సందీప్‌రావు అన్నారు. శుక్రవారం కల్లెడ జిల్లా పరిషత్ పాఠశాలలో అంతర్జాతీయ సహకార వారోత్సవాల సందర్భంగా సొసైటీ బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ సేవలు, పొదుపు ఖాతాలు, సైబర్ సెక్యూరిటీ, ఆర్థిక విధానాలపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. కేడీసీసీ కరీంనగర్ జిల్లా చైర్మన్ రవీందర్‌రావు జన్మదినం సందర్భంగా సందీప్‌రావు తన నెల గౌరవ వేతనం పాఠశాలకు అందజేశారు.

బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ నాయకుల సంబరాలు

కథలాపూర్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించడంతో కథలాపూర్‌లో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం సంబరాలు నిర్వహించారు. రాష్ట్రంలో జనాభా అధికంగా ఉన్న బీసీలకు రిజర్వేషన్ల శాతం పెంచడం సంతోషకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీనవర్గాల సంక్షేమం కోరుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, నాయకులు తొట్ల అంజయ్య, లింగంగౌడ్, హరిప్రసాద్, వంగ మహేశ్, తదితరులు పాల్గొన్నారు.
రాయికల్: బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేయడానికి మంత్రి మండలి నిర్ణయం తీసుకోవడం పట్ల శుక్రవారం రాయికల్ పట్టణంలోని గాంధీచౌక్‌లో కాంగ్రెస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మ్యాకల రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మహేందర్‌గౌడ్, హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

సారంగాపూర్: సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లోని ఆయా పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు, పాఠశాల పరిసరాలపై శుక్రవారం మండలస్థాయి అధికారులు పరిశీలించారు. సారంగాపూర్ ఎంపీడీవో చౌడారపు గంగాధర్ గణేష్‌పల్లి, ఎంపీవో సలీం రేచపల్లి, తహసీల్దార్ వాహిదొద్దీన్ అర్పపల్లి, ఆర్ఐ వెంకటేశ్ నాయికపుగూడెం పాఠశాలలను తనిఖీ చేశారు. బీర్‌పూర్ తహసీల్దార్ సుజాత కమ్మునూర్, డెప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ కండ్లపల్లి పాఠశాలలో మధ్యాహ్న భోజనం అమలు పరిశీలించారు. నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.
మల్లాపూర్: విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్నే అందించాలని ఎంపీడీవో శశికుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని సంగెం–శ్రీరాంపూర్ ప్రాథమికొన్నత పాఠశాలను శుక్రవారం సందర్శించి మధ్యాహ్న భోజన పథకం అమలుతీరును పరిశీలించారు. కార్యదర్శి విజయ్‌కుమార్, హెచ్ఎం రవి, శ్యామల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
ఇబ్రహీంపట్నం: మండలంలోని గోధూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్న భోజనాన్ని తహసీల్దార్ వరప్రసాద్ తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎంఈవో మధు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
మల్యాల: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలనిడిప్యూటీ తహసీల్దార్ నీత అన్నారు. మండలంలోని తాటిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలతోపాటు లంబాడిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల, కేజీబీవీ విద్యాలయాన్ని శుక్రవారం డీటీ నీత, ఆర్ఐ తిరుపతి సందర్శించారు.

ఘనంగా కేంద్రమంత్రి జన్మదిన వేడుకలు


కోరుట్లలో పూజలు చేస్తున్న బీజేపీ నాయకులు


ధర్మపురిలో పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

కోరుట్ల: పట్టణంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాల గ్రౌండ్ వద్ద గల దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పెండెం గణేష్, శ్రీనివాస్ రావు, శ్రీనివాస్, గిన్నెల అశోక్, సాగర్, బీజేపీ, బీజేవైఎం కార్యకర్తలు పాల్గొన్నారు.
ధర్మపురి: కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ నాయకులు శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.
మేడిపల్లి: కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలను మేడిపల్లి, భీమారం మండల కేంద్రాల్లో మండల అధ్యక్షులు చిట్యాల సురేష్, నాగం శివకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు, అందించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పలకలు, మిఠాయిలు పంపిణీ చేశారు.
మల్యాల: బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు, మండలాధ్యక్షుడు గాజుల మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

జగిత్యాలజోన్: పట్టణంలోని టౌన్–3 సెక్షన్ పరిధి తీన్‌ఖని చౌరస్తా, పెద్ద మసీదు, కటికెవాడ, మంచినీళ్ల బావి, ఇస్లాంపుర, గాంధీనగర్, తెనుగువాడ, దగ్గులమ్మగుడి, ఉస్మాన్‌పుర, మహబూబ్‌పుర, రహ్మత్‌పుర, జెండామహెళ, ప్యారాబాయి ఏరియా, గోరెమియా ఏరియా, ఖిలాగడ్డ, తులసీనగర్, వాణీనగర్, హౌసింగ్‌బోర్డు, ఎలుకబావి ఏరియాల్లో శనివారం ఉదయం 10 నుంచి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో డివిజన్ డీఈ ఎ.రాజిరెడ్డి తెలిపారు.
ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో పరిధిలోని గ్రామాల్లో శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరాఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ సతీష్ ఓ ప్రకటనలో తెలిపారు.
జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలం పొరండ్ల పొరండ్ల, బాలపల్లి, కండ్లపల్లి, కన్నాపూర్, పెర్కపల్లి, హన్మాజీపేట, పొలాస, గుల్లపేట, అనంతారం రోడ్డాం, అగ్రికల్చర్ కళాశాల, ఎక్స్‌ప్రెస్ ఫీడర్ హైదర్‌పల్లి గ్రామాల్లో శనివారం మధ్యాహ్నం 3.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఏఈ సుందర్ తెలిపారు.
మల్యాల: మండలంలోని మల్యాల, తక్కళ్లపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని మల్యాల, ముత్యంపేట, రాజారాం, నూకపల్లి, తక్కళ్లపల్లి, మ్యాడంపల్లి, మానాల గ్రామాల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగనుందని విద్యుత్ ఏఈ దయానంద్ తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలి

తహసీల్దార్ రమేశ్‌గౌడ్

మల్లాపూర్: అంగన్‌వాడీ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని తహసీల్దార్ రమేశ్ గౌడ్ అన్నారు. మండలంలోని మొగిలిపేటలో స్థానిక అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులు, బాలింతలు, కిషోర బాలికల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. అనంతరం స్థానిక ప్రాథమిక పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ రాజేష్, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీ అర్వింద్‌పై విమర్శలు సరికాదు

మెట్‌పల్లి: ఎంపీ అర్వింద్‌ను విమర్శించడం ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌కి తగదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరిబాబు అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం మాట్లాడారు. ఎమ్మెల్యేగా ఇప్పటి వరకు సంజయ్ నియోజకవర్గానికి ఎన్ని నిధులు తెచ్చారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎంపీ పసుపు బోర్డును ఏర్పాటు చేయించడమే కాకుండా జిల్లాకు నవోదయ పాఠశాలను మంజూరు చేయించారన్నారు. సమావేశంలో పార్టీ నియోజకవర్గ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్‌తో పాటు బొడ్ల రమేష్, వడ్డెపల్లి శ్రీనివాస్, దొనికెల నవీన్, గుంటుక సదాశివ్ తదితరులున్నారు.

ఎంపీని విమర్శించే స్థాయి ఎమ్మెల్యేకు లేదు

కోరుట్ల: ఎంపీ ధర్మపురి అరవింద్‌ను విమర్శించే స్థాయి కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌కు లేదని బీజేపీ సీనియర్ నాయకుడు డాక్టర్ రఘు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ప్రాంత వాసుల చిరకాల వాంఛ అయిన పసుపు బోర్డు ఏర్పాటులో ఎంపీ అరవింద్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. కోరుట్లలో నవోదయ పాఠశాల ఏర్పాటు చేయటంలో ఎంపీ అరవింద్ పాత్ర మరువ లేనిదని పేర్కొన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నేతలు వాస్తవాలు తెలుసుకుని కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి సహకరించాలని కోరారు.

ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి

జగిత్యాలరూరల్: ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని తపస్ జిల్లా ప్రదాన కార్యదర్శి బోయినిపల్లి ప్రసాద్‌రావు అన్నారు. శుక్రవారం జగిత్యాల రూరల్ మండలం పొరండ్ల జిల్లా పరిషత్ పాఠశాల, కల్లెడ జిల్లా పరిషత్ పాఠశాలతో పాటు, మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులను కలిసి తపస్ సభ్యత్వ నమోదు చేపట్టారు. కార్యక్రమంలో తపస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొల్ముల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి రమేశ్, దేవరకొండ శ్రీనివాస్, గుండు రామకృష్ణ, జంగిలి గంగాధర్, మండల ప్రధాన కార్యదర్శి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ధరల బోర్డు ఏర్పాటు చేయాలి

సారంగాపూర్: ఎరువులు, పురుగుల మందుల ధరలను సూచించే బోర్డులు రైతులకు కనిపించేలా ఏర్పాటు చేయాలని డీఏవో భాస్కర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు, పలు గ్రామాల్లోని విత్తన, ఎరువులు, పురుగుల మందుల దుకాణాలను తనిఖీ చేశారు. మండల వ్యవసాయాధికారి ప్రదీప్‌రెడ్డి, ఏఈవోలు వెంకటేశ్, ఆంజనేయులు ఉన్నారు.